ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక...

ఆర్టిసి ఆధ్వర్యంలో ర్యాలీ...

కోరుట్ల ఏప్రిల్ 13 (వుదయం ప్రతినిధి) ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా తేదీ 13 4 2026 నుండి 18 4 2026 వరకు అర్రైవ్ అలైవ్ అనే కార్యక్రమంలో భాగంగా సోమవారం కోరుట్ల డిపోలో డిపో మేనేజర్ మనోహర్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది అందులో భాగంగా డిపో ఉద్యోగులు కాలేజీ పిల్లలతో కలిసి రోడ్డు ప్రమాదాల నివారణ గురించి నినాదాలు చేస్తూ కోరుట్ల డిపో నుండి అంబేద్కర్ చౌరస్తా నుండి మళ్ళీ తిరిగి డిపో వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది డిపో మేనేజర్ మనోహర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించి సురక్షితంగా మీ యొక్క గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది ఆర్టిసి ఉద్యోగులు సెక్యూరిటీ విభాగం కాలేజ్ విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పిఆర్సి ఇవ్వాలి...

సిపిఎస్ విధానం రద్దు చేయాలి...

కోరుట్ల ఏప్రిల్ 13 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టి ఎస్ యు టి ఎఫ్) 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం కోరుట్ల పట్టణంలో టి.ఎస్ యు టి ఎఫ్ జెండా ఆవిష్కరణ అనంతరం సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా టి ఎస్ యు టి ఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి తిరుకోవెల శ్యామ్ సుందర్ అంబటి భూమేశ్వర్ లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఇవ్వాల్సిన పిఆర్సి రెండున్నర సంవత్సరాలు గడిచిపోతున్న నివేదిక బయట పెట్టకుండా సంఘాలతో చర్చలు జరపకుండా జాప్యం చేయడం నమంజనం కాదని వెంటనే నివేదికను బహిర్గత వరిచి సంఘాలతో చర్చించి అందరికీ ఆమోదయోగ్యమైన ఫిట్మెంట్ తో పిఆర్సి ఇవ్వాలని డిమాండ్ చేశారు అదేవిధంగా హెల్త్ కార్డ్స్ వెంటనే ప్రాసెస్ పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని సిపిఎస్ విధానం రద్దు చేసి తమ హామీ నిలబెట్టుకొని ఉపాధ్యాయులు అందర్నీ పాత పెన్షన్ పథకంలోకి తీసుకురావాలని పెండింగ్ లో ఉన్న అన్ని రకాల బిల్లులను వెంటవెంటనే విడుదల చేయాలని మిగతా రాష్ట్రాల్లో ప్రభుత్వాలు స్పందించినట్టుగా తెలంగాణ ప్రభుత్వం కూడా స్పందించి సర్వీసులో ఉన్న టీచర్లకు టెట్ మినహాయింపు లేదా అందరికీ ఒకే రకమైన మెరిట్ విధానం తీసుకురావాలని క్వాలిఫైడ్ మార్క్ తగ్గించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో టి ఎస్ యు టి ఎఫ్ జిల్లా కార్యదర్శులు పి వి ప్రసాద్ శ్రీధర్ స్వర్ణలత ఆడిట్ సభ్యులు సిరిపురం శ్రీనివాస్ కోరుట్ల మండల ప్రధాన కార్యదర్శి మాసం చిరంజీవి మధుసూదన్ జ్యోతి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షల నిర్వహణ...

ప్రభుత్వ ఉన్నత పాఠశాల పురానిపేట లోని పరీక్ష కేంద్రం పరిశీలన.... జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్

జగిత్యాల ఏప్రిల్ 13 (వుదయం ప్రతినిధి) 10 వ తరగతి వార్షిక పరీక్షల సందర్భంగా సోమవారం చివరి పరీక్ష నేపథ్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల పురానిపేట లోని పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పరిశీలించారు పరీక్షా కేంద్రంలో నిర్వహణ విధానం, ప్రశ్న పత్రాల భద్రత హాల్ టికెట్ల పరిశీలన వ్రక్రియలను వ్రత్యేకంగా పరిశీలించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు సమకూర్చడంపై వ్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు పరీక్షా గదుల్లో వెలుతురు తాగునీరు శౌచాలయాల నిర్వహణ సక్రమంగా ఉన్నాయా అనే విషయాలను పరిశీలించారు విద్యార్థులు వ్రశాంత వాతావరణంలో వరీక్షలు రాయడానికి అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు ఎలాంటి అవాంఛనీయ నంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్వాట్లు చేయాలని తెలిపారు మొబైల్ ఫోన్లు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కేంద్రంలోకి అనుమతించరాదని స్పష్టం చేశారు సీసీ కెమెరాల పర్యవేక్షణ సక్రమంగా కొనసాగాలని సూచించారు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు పరీక్షల సమయంలో పారదర్శకత క్రమ శిక్షణ పాటించడం అత్యంత ముఖ్యమని తెలిపారు పరీక్షలు నిబద్ధతతో భాధ్యతగా నిర్వహించాలని సూచించారు ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు విద్యుత్ సరఫరా అంతరాయం కలగకుండా వ్రత్యామ్నాయ ఏర్వాట్లు చేయాలని సూచించారు పరీక్షలు పూర్తయ్యే వరకు అవ్రమత్తంగా ఉండాలన్నారు అదేవిధంగా సోమవారం నాటితో పదవ తరగతి పరీక్షలు పూర్తవుతున్నందున సందర్భంగా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు అందరు ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు.ఈ పరిశీలనలో జగిత్యాల ఆర్డీవో మధు సూదన్ డిఈవో కె రాము సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

ఖుతుబోద్దీన్ పాషా అజీమ్ లను పరామర్శించిన నందయ్య జువ్వాడి కృష్ణారావు

మెట్ పల్లి ఏప్రిల్ 13 (వుదయం విలేఖరి) కాంగ్రెస్ పార్టీ మెట్ పల్లి పట్టణ మాజీ అధ్యక్షులు మహమ్మద్ ఖుతుబోద్దీన్ పాషా మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా ప్రధాన కార్యదర్శి మహ్మద్ అజీమ్ ల తల్లి గత రెండు రోజుల క్రితం మరణించగా కాంగ్రెస్ పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు గాజంగి నందయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు లు ఖుతుబోద్దీన్ పాషా అజీమ్ ల ను పరామర్శించి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ పరామర్శ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు తో పాటు అల్లూరి మహేందర్ రెడ్డి అందే మారుతి షేక్ మహ్మద్ దాసరి బాబు అబ్దుల్ రజాక్ ఖలీద్ తదితరులు పాల్గొన్నారు

ఖుతుబోద్దీన్ పాషా అజీమ్ లను పరామర్శించిన డాక్టర్ రఘు

మెట్ పల్లి ఏప్రిల్ 13 (వుదయం విలేఖరి) మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు మహమ్మద్ ఖుతుబోద్దీన్ పాషా మెట్పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా ప్రధాన కార్యదర్శి అజీమ్ ల మాతృమూర్తి గత రెండు రోజుల క్రితం మరణించగా సోమవారం వారి నివాసానికి వెళ్లి బాధ్యత కుటుంబ సభ్యులను పరామర్శించి బ్రతికి గల కారణాలను అడిగి తెలుసుకుని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన నిత్య సాయి చారిటెబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ చిట్నేని రఘు అల్లాడి ప్రవీణ్ ఈ కష్టకాలంలో ఆ కుటుంబానికి మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు ఈ పరామర్శలో డాక్టర్ చిట్నేని రఘు అల్లాడి ప్రవీణ్ తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు

నూతన మున్సిపల్ పాలకవర్గాన్ని సన్మానించిన నూర్ భాషా సంఘం

కోరుట్ల ఏప్రిల్ 13 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ నూర్ భాషా సంఘం ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు చైర్మన్ వైస్ చైర్మన్ లను శాలువాలతో సన్మానించారు ఈ సందర్భంగా నూర్ భాషా సంఘం సభ్యులు కుటుంబ సమేతంగా వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు అనంతరం నూతన కౌన్సిలర్లు చైర్మన్ వైస్ చైర్మన్ లు మాట్లాడుతూ కోరుట్ల పట్టణ ప్రజలు కుల మత భేదం లేకుండా మమ్మల్ని గెలిపించినందుకు వారికి ఎల్లవేళలా అరుణపడి ఉంటామని తెలిపారు ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ ప్రజాసేవ చేస్తామని తెలిపారు మమ్మల్ని గుర్తించి సన్మానించిన నూర్ భాషా సంఘం సభ్యులకు ధన్యవాదాలు తెలుపుతూ తమను సన్మానించడం తమకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ వైస్ చైర్మన్ షాహిద్ ఉల్ అహ్మద్ కౌన్సిలర్లు శోగ్రాభి రహీం మోసిన్ వసీం సులానా రిజ్వాన్ నూర్ భాషా సంఘం అధ్యక్షులు రాజ్ మహల్ ఉ[redacted] మహమ్మద్ ఉస్మాన్ కో[redacted]రు

తల్లిని నిరాదరిస్తున్న ఉపాధ్యాయుడిపై కలెక్టర్ కు ఫిర్యాదు...

జగిత్యాల ఏప్రిల్ 13 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణానికి చెందిన మాదారపు కనుకమ్మ (73) అనే పక్షవాతంతో భాద పడుతున్న వృద్ధురాలు జిల్లా సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు హరి అశోక్ కుమార్ సాయంతో సోమవారం ప్రజావాణి లో కలెక్టర్ కు ఫిర్యాదు చేసింది ఆ ఫిర్యాదు లో వివరాలు విలేకరులకు రోదిస్తూ తెలిపింది ఇంటి నుంచి గెంటి వేయగా హనుమాన్ వాడ ఓ రేకుల షెడ్డులో తన పెళ్లి కాని కూతురుతో దుర్భర స్థితి లో జీవిస్తున్నానని మేడి పల్లి మండలం దమ్మన్న పేట ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా (హెడ్ మాస్టారుగా) పని చేస్తున్న నా కొడుకు మాదారపు గంగాధర్ వేతనం నుంచి 15 శాతం డబ్బులు ప్రతి నెల తన బ్యాంకు ఖాతా లో జమ చేయించాలని తన వద్ద నుండి తీసుకున్న 10 లక్షల రూపాయలు 15 తులాల బంగారం ఇప్పించాలని నివాస వసతి కల్పించాలని కలెక్టర్ ను కోరింది వృద్ధురాలి వెంట ఆమె కూతురు శాంత సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు న్యాయవాది హరి అశోక్ కుమార్ జిల్లా ప్రతినిధులు పిసి హన్మంత్ రెడ్డి గౌరిశెట్టి విశ్వనాథం బొల్లం విజయ్ బొబ్బటి కరుణ ఎండి యాకూబ్ పట్టణ అధ్యక్షులు మానాల కిషన్ తదితరులు పాల్గొన్నారు

8వ రాష్ట్రీయ పోషక పక్షం కార్యక్రమం

కోరుట్ల ఏప్రిల్ 13 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లాలోని మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో పోషక పక్షం 2026 కార్యక్రమాలను ఏప్రిల్ 9వ తేదీ నుండి 23వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుంది ఈ నేపథ్యంలో జిల్లా మహిళా శిశు అభివృద్ధి అధికారి డిడబ్ల్యూఓ రాజ్ కుమార్ నంబంధిత శాఖ అధికారులతో నమావేశం నిర్వహించి పోషకపక్షం షెడ్యూల్ వ్రధాన అంశాలపై అవగాహన కల్పించారు ఈ నందర్భంగా డిడబ్ల్యూఓ రాజ్ కుమార్ మాట్లాడుతూ ఈ నంవత్సరం పోషణ వక్షం వ్రధానంగా శిశువు జీవితంలోని తొలి ఆరు నంవత్సరాల్లో మెదడు అభివృద్ధి వ్రాధాన్యత అనే అంశంపై దృష్టి సారించబడుతుందని తెలిపారు పోషణ వక్షం కార్యక్రమాల్లో భాగంగా చేపట్టాల్సిన ముఖ్యాంశాలు ఈ విధంగా ఉన్నాయని తల్లి శిశువు పోషణ సున్నా నుంచి మూడు నంవత్సరాల పిల్లల మెదడు అభివృద్ధికి వ్రారంభ వ్రేరణ 3 నుంచి 6 నంవత్సరాల పిల్లల కోసం ఆటల ఆధారిత విద్య పిల్లల్లో స్క్రీన్ టైం మొబైల్ టీవీ చూడటం తగ్గించడంలో తల్లిదండ్రులు నమాజం వాత్ర అంగన్వాడీ కేంద్రాల బలోపేతానికి నమాజ మద్దతు ఈ థీమ్ ల ఆధారంగా జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలు ఐసిడిఎస్ వ్రాజెక్టులు సంబంధిత శాఖలు నమన్వయంతో వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు పాలిచ్చే తల్లులు చిన్నారుల ఆరోగ్యానికి సంబంధించిన అవగాహన కార్యక్రమాలు పోషకాహారం పై చర్చలు ఆరోగ్య శిబిరాలు వంట వ్రదర్శనలు పోషణ ర్యాలీలు కథా కార్యక్రమాలు ఆటల ఆధారిత విద్యా కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు అనంతరం జిల్లా కలెక్టర్ బి సత్యవ్రసాద్ చేతులమీదుగా పోషణ పక్షానికి సంబంధించిన పోస్టర్ను జిల్లా అధికారుల సమక్షంలో ఆవిష్కరించారు ఈ పోస్టర్ పోషకాహారం చిన్నారుల అభివృద్ధి తల్లిదండ్రుల బాధ్యతలపై వ్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు జిల్లాలోని అన్ని శాఖల పరస్పర సహకారంతో గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు పోషణ పక్షం కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించి వ్రజల్లో ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు పిల్లల సమగ్ర అభివృద్ధి పై అవగాహన పెంపొందించాలని జిల్లా కలెక్టర్ బి సత్యవ్రసాద్ సూచించారు ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు ఐసిడిఎస్ సిబ్బంది పోషణ్ అభియాన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

గ్రీవెన్స్ డే సందర్భంగా పలు ఫిర్యాదులను పరిశీలన...

జిల్లా సువరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్

బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం...

జగిత్యాల ఏప్రిల్ 13 (వుదయం ప్రతినిధి) వ్రతి సోమవారం వ్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా తేదీ 13 4 2026 సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ వ్రాంతాల నుండి వచ్చిన 22 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి నమన్యలను తెలుసుకొని నంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు వ్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా వ్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు

అన్ని వర్గాల ప్రజల కృషితోనే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యం...

జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్

ట్రాఫిక్ నియమాలు పాటిద్దాం... రోడ్డు ప్రమాదాలు నివారిద్దాం...

జిల్లా సువరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్

జగిత్యాల ఏప్రిల్ 13 (వుదయం ప్రతినిధి) రాష్ట్ర వ్రభుత్వం వ్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల వ్రజా పాలన వ్రగతి వ్రణాళికలో భాగంగా రోడ్డు వ్రమాదాలను నియంత్రించడం వ్రజల్లో ట్రాఫిక్ నియమాల పట్ల బాధ్యతాభావం పెంపొందించడం లక్ష్యంగా అర్రైవ్ అలైవ్ కార్యక్రమాన్ని ఏప్రిల్ 13 నుండి 18 వరకు జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా నిర్వహిస్తున్నారు ఇందులో భాగంగా సోమవారం జగిత్యాల పట్టణ ఓల్డ్ బస్ స్టాండ్ వద్ద ఏర్వాటు చేసిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి సత్య వ్రసాద్ జిల్లా నువరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ లు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ వ్రస్తుత కాలంలో ఇతర వ్రమాదాల కంటే రోడ్డు వ్రమాదాల వల్లనే ఎక్కువ మంది వ్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు ఈ వ్రమాదాలను గణనీయంగా తగ్గించేందుకు గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు రోడ్డు భద్రతా వ్యవస్థలను బలోపేతం చేయడం వ్రజల్లో డిఫెన్సివ్ డ్రైవింగ్ సంస్కృతిని పెంపొందించడం అర్రైవ్ అలైవ్ కార్యక్రమ వ్రధాన లక్ష్యమని తెలిపారు రోడ్డు వ్రమాదాలకు వ్రధాన కారణాలు అతివేగం మద్యం సేవించి వాహనం నడపడం డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం ట్రాఫిక్ నియమాలను పాటించకపోవడం వంటి అంశాలేనని పేర్కొన్నారు వ్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వాహనం నడిపి తమతో పాటు ఇతరుల వ్రాణాలను కాపాడాలని పిలుపునిచ్చారు చిన్న నిర్లక్ష్యాలే పెద్ద వ్రమాదాలకు దారి తీస్తాయని అలాంటి సంఘటనలు కుటుంబాలకు తీరని నష్టాన్ని కలిగిస్తాయని హెచ్చరించారు అనంతరం జిల్లా కలెక్టర్ బి సత్య వ్రసాద్ మాట్లాడుతూ ్ద భద్రత ఒక్క పోలీస్ శాఖ బాధ్యత కాకుండా వ్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని స్పష్టం చేశారు వేగం వ్రాణం తీస్తుంది అనే విషయాన్ని గుర్తుంచుకుని అధిక వేగంతో వ్రయాణించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లలకు హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్ డీఎస్పీ రఘు చందర్ ఆర్టీఓ శ్రీనివాస్ మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ ఇన్స్పెక్టర్లు కరుణాకర్ ఎస్ఐలు మున్సిపల్ కౌన్సిలర్లు సుమారు 300 మంది విద్యార్థులు వ్రజలు పాల్గొని రోడ్డు భద్రతపై అవగాహన పొందారు.

ప్రశాంతంగా ముగిసిన పదవ తరగతి పరీక్షలు...

జిల్లా కలెక్టర్ బి సత్యవ్రసాద్

జగిత్యాల ఏప్రిల్ 13 (వుదయం ప్రతినిధి) 10వ తరగతి వార్షిక పరీక్షలు వ్రశాంతంగా ఎటువంటి అవాంఛనీయ నంఘటనలు లేకుండా విజయవంతంగా ముగియడం పట్ల జిల్లా కలెక్టర్ బి సత్యవ్రసాద్ హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యవ్రసాద్ మాట్లాడుతూ మార్చి నెల 14వ తేదీన వ్రారంభమైన 10వ తరగతి పరీక్షలు జిల్లాలో నజావుగా కొనసాగి విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు రాశారని తెలిపారు ఎండలను దృష్టిలో ఉంచుకుని వ్రతి పరీక్షా కేంద్రంలో అత్యవసర వైద్య సదుపాయాలను ఏర్వాటు చేసినట్లు తెలిపారు విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లు పేర్కొన్నారు పరీక్షల నిర్వహణలో ఉపాధ్యాయులు శాఖాధికారులు సిట్టింగ్ స్క్వాడ్ ఫ్లయింగ్ స్క్వాడ్ పోలీస్ సిబ్బంది సమన్వయంతో పకడ్బందీగా విధులు నిర్వహించినందుకు అభినందించారు

దుద్దిల్ల శ్రీపాద రావు వర్ధంతి వేడుకలు...

శ్రీపాదరావు చిత్రవటం వద్ద నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

మెట్ పల్లి ఏప్రిల్ 13 (వుదయం ప్రతినిధి) మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు 27వ వర్ధంతి సందర్భంగా మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ శ్రీపాదరావు చిత్రవటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు తెలుగు రాష్ట్రాల్లో తనకంటూ ఒక వ్రత్యేకతను చాటుకున్న నాయకుడు శ్రీపాదరావు అని ఈ సందర్భంగా గుర్తు చేశారు సర్పంచ్ స్థాయి నుంచి శాసనసభ స్పీకర్ వరకు అనేక పదవులకు వన్నె తెచ్చిన గొప్ప నాయకుడని కొనియాడారు శ్రీపాదరావు జీవితం నేటి తరానికి ఒక గొప్ప స్ఫూర్తి అని కూన గోవర్ధన్ అన్నారు ఈకార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కల్లెడ గంగాధర్ ఎన్ ఎస్ యు ఐ నాయకులు సమీర్ సర్కార్ షాజబ్ ఇర్ఫాన్ రెహాన్ అఫ్ ఫైజ్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

హిందూ ధర్మ సమ్మేళన సమితి

రాయపర్తి ఏప్రిల్ 13 (వుదయం ప్రతినిధి):

తీర్మాలయపల్లి గ్రామం, శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థాన ప్రాంగణం తిరుమలయపల్లి గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థాన ప్రాంగణం లో హిందూ ధర్మ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో హిందూ ధర్మ మహా సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి తిరుమలయపల్లి గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్‌తో పాటు ఆరెగూడెం గ్రామ సర్పంచ్ హాజరయ్యారు. అదేవిధంగా తిరుమలయపల్లి, కొండూరు, కొలనుపెల్లి, కేశవాపురం, ఆరెగూడెం, గన్నారం మరియు టీకే తండా గ్రామాలకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్వామి అనంతానంద భారతి (అనంత సాహితి ఆశ్రమం, హైదరాబాద్) తన ధర్మ ప్రసంగంలో హిందూ ధర్మంలో దేశ రక్షణ అత్యంత ప్రాముఖ్యత కలిగి ఉందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ హిందూ ధర్మాన్ని ఆచరించి దేశాన్ని కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అదేవిధంగా, తల్లి, గోమాత, భూమాతలను ఎల్లప్పుడూ పూజించాలని, అవి మన సంస్కృతి యొక్క మూలస్తంభాలని ఆయన వివరించారు. దేశభక్తి కర్మ సిద్ధాంతాన్ని బోధిస్తుందని, ప్రతి వ్యక్తి తన కర్తవ్యాన్ని నిజాయితీగా నిర్వర్తించడం ద్వారానే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన తెలిపారు.సామాజిక కార్యకర్త సదా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, హిందూ ధర్మం రక్షణకు మరియు దానిని విశ్వగురువుగా తీర్చిదిద్దడానికి అనుసరించాల్సిన ముఖ్యమైన అంశాలనువివరించారు.ముఖ్యంగా ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ప్రాధాన్యత, సామాజిక బాధ్యత, పర్యావరణ పరిరక్షణ అవసరం, స్వదేశీ ఉత్పత్తుల ప్రాముఖ్యత,.హిందూ జాగరణ మంచ్ అఖిల భారత సహ సంయోజక్ పెడబల్లె దేవేందర్ మాట్లాడుతూ, సమాజ సంఘటన,దేశాభివృద్ధి, హిందూ సమాజ చైతన్య పెంపు వంటి రంగాల్లో ఆర్ఎస్ఎస్ కీలక పాత్ర పోషిస్తూ, దేశం కోసం ఆలోచించే వ్యక్తుల సమూహాలను నిర్మించడంలో ప్రముఖ పాత్ర పోషించిందని ఆయన తెలిపారు..ఈ కార్యక్రమం ద్వారా గ్రామస్థుల్లో ధార్మిక చైతన్యం పెంపొందించడమే కాకుండా, సమాజంలో ఐక్యత, బాధ్యతాభావం, దేశభక్తి వంటి విలువలను బలపరిచే దిశగా ఒక ముఖ్యమైన అడుగు పడింది. కార్యక్రమం అనంతరం అన్నప్రసాదం పంపిణీ చేయబడగా, ప్రజలు పెద్ద సంఖ్యలో అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత గాజవెల్లి నరసింహరాములు (ఆర్మీ సుబేదార్), గడ్డం సురేందర్, మచ్చ రాజు, భూపాల్ రెడ్డి, బక్క ఎల్లయ్య, సర్పంచ్ బారిగెల బాబు, జినుగు అనిమి రెడ్డి (మాజీ ఎం.పి.పి.), ప్రవీణ్, రాజేందర్, రవీందర్ రావు, బక్క బుచ్చమ్మ, గడ్డం నరసింహరాములు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ముగియడం పట్ల జిల్లా కలెక్టర్ హర్షం

భూపాలపల్లి ఏప్రిల్ 13 (వుదయం విలేకరి):

10వ తరగతి వార్షిక పరీక్షలు ప్రశాంతంగా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా విజయవంతంగా ముగియడం పట్ల జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హర్షం వ్యక్తం చేశారు.సోమవారం ఆయన జడ్పిఎసెస్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత నెల 14వ తేదీన ప్రారంభమైన 10వ తరగతి పరీక్షలు జిల్లాలో సజావుగా కొనసాగి, విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు రాశారని తెలిపారు. ఎండలను దృష్టిలో ఉంచుకుని ప్రతి పరీక్షా కేంద్రంలో అత్యవసర వైద్య సదుపాయాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.పరీక్షల నిర్వహణలో ఉపాధ్యాయులు శాఖాధికారులు, సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్, పోలీస్ సిబ్బంది సమన్వయంతో పకడ్బందీగా విధులు నిర్వహించినందుకు కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మి రాజయ్య, డిపార్ట్మెంటల్ అధికారి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కౌకొండలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

ఉదయం పూలమాలలు..
సాయంత్రం అన్నదానం
నడికుడ (వుదయం ప్రతినిధి):

హనుమకొండ జిల్లా నడికుడ మండలం కౌకొండ గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మంగళవారం రోజున అత్యంత వైభవంగా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు నిర్వహించనున్నారు. ఒడిసిఎంఎస్ మాజీ వైస్ చైర్మన్ గోల్కొండ సదానందం ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరవుతారు. ఉదయం గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించనున్నారు.

రాజ్యాంగ స్ఫూర్తిని, అంబేద్కర్ ఆశయాలను స్మరిస్తూ ఈ కార్యక్రమం సాగనుంది.సాయంత్రం జయంతి ఉత్సవాల్లో భాగంగా అంబేద్కర్ యువజన సంఘం నాయకుల సౌజన్యంతో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, దళిత సంఘాల నాయకులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మాట్లాడుతూ.. సమాజంలో సమానత్వం కోసం అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయమని, ఆయన ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.

సాయిస్ఫూర్తి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్లేస్మెంట్ విజయోత్సవ సభ-2026

సత్తుపల్లి ఏప్రిల్ 13 (వుదయం ప్రతినిధి)

స్థానిక సాయిస్ఫూర్తి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ పూటుకూరి శేషారత్నకుమారి అధ్యక్షతన కళాశాల ప్లేస్మెంట్ సక్సెస్ మీట్ 2026 ప్రోగ్రాం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ముందుగా కళాశాల యాజమాన్యం వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ ప్రోగ్రాం నిర్వహించడానికి వారి కృషి అభినందనీయమని కొనియాడారు.విద్యార్థినీ,విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ దిస్ ఇస్ రియల్లీ గ్రేట్. బిగ్ గ్రీనరీ ఆహ్లాదకరమైన వాతావరణం ఇది చాలా ప్రశాంతకరమైనదని గర్వంగా చెప్పుకునే విషయం. మీరు క్యాంపస్ లో గడిపిన నాలుగు సంవత్సరాల కాలం చాలా విలువైనది మీరు ఉన్నతస్థాయికి చేరుకోవడానికి మీరు చేసిన ప్రతి ప్రయత్నం విజయవంతమైదని మీరు ఉన్నతస్థాయిలో ఉన్న బాధ్యత గల వ్యక్తులుగా మీరు చేసే ఉద్యోగంలో విజయవంతం అయి టీంలీడర్ గా నాయకత్వ లక్షణాలతో ముందుకు సాగిపోవాలని కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల సెక్రటరీ&కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మీరు ఆన్లైన్, ఆఫ్లైన్ లో ఉద్యోగం సాధించిన విద్యార్థులకు నా హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నాను. ఈ ఉత్సాహంతో జూనియర్ విద్యార్థులకు మీరు మార్గనిర్దేశకులు అవుతారనే కోరుకుంటున్నాము మొదట ప్లేస్మెంట్ విజయోత్సవ సభ 2026 ఘనమైన స్పందన లభించింది. విద్యార్థులు వారు నేర్చుకున్న కొత్త టెక్నాలజీతో ఉద్యోగాలు సాధించిన మీరు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త, విద్యాధికులు, హెటిరో ఫార్మాస్యూటికల్ కంపెనీ అధినేత, రాజ్యసభ సభ్యులు, సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ బండి పార్థసారథిరెడ్డి , విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి అన్విద వర్చువల్ గా వచ్చే విద్యాసంవత్సరం నుంచి 100% ప్లేసెమెంట్ కొరకు తమ కంపెనీల అనుసంధానంతో ప్రత్యేక శిక్షణ తరగతులు ప్రారంభిస్తామని చెప్పారు.ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ & కరెస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలలో ఇంజనీరింగ్ విద్యను కష్టపడి ఇష్టంగా చదివి క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ లో ఉద్యోగం సాధించిన విద్యార్థిని, విద్యార్థులను,వారి తల్లిదండ్రులను శాలువలతో ఆత్మీయంగా సత్కరించడం జరిగిందని, విద్యార్థులు మాట్లాడుతూ తమ జీవితంలో మొట్టమొదటి ఉద్యోగం అని అది వారి తల్లిదండ్రుల ముందు నిలబడి మాట్లాడం తమ భావాలను వ్యక్తపరుస్తూ భావోద్యానికి గురయ్యారని చెప్పారు. కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేసెమెంట్ ఆఫీసర్ డాక్టర్ డి . ఎన్ .వి కృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మొత్తం 88మంది ఉద్యోగం పొందారు. వీరు ఫైనల్ ఇయర్ పరీక్షలు అయిన తరువాత ఉద్యోగంలో చేరాలని చెప్పారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ&కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి ,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పూటుకూరి శేషారత్నకుమారి , అన్నిఇంజనీరింగ్ బ్రాంచీల విభాగాధిపతులు, కళాశాల ప్లేస్ మెంట్ విభాగం, డిపార్టుమెంట్ ప్లేస్ మెంట్ ఇంచార్జ్ లు, ఫ్యాకల్టీ మెంబర్స్, కళాశాల నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణే లక్ష్యం చండూరులో రోడ్డు భద్రత వారోత్సవాలు

చండూరు, ఏప్రిల్ 13 (వుదయం) :

నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఈ నెల 13 నుంచి 18వ తేదీ వరకు నిర్వహిస్తున్న రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా సోమవారం చండూరు పట్టణం మరియు మండల పరిధిలోని పలు గ్రామాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చండూరు మండల పరిధిలో తరచూ ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను అధికారులు గుర్తించి, అక్కడ ప్రమాదాలకు గల కారణాలను క్షుణ్ణంగా పరిశీలించారు. భవిష్యత్తులో ఈ ప్రాంతాల్లో ప్రమాదాలు జరగకుండా వాహనదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారమే లక్ష్యంగా విలేజ్ పోలీస్ ఆఫీసర్లు అన్ని గ్రామాల్లో పర్యటించి రహదారులకు ఆనుకొని ఉన్న ప్రమాదకర గుంతలను పూడ్చడం, తెరిచి ఉన్న బావులకు రక్షణ కల్పించడం మరియు మలుపుల వద్ద అడ్డుగా ఉన్న పొదలను తొలగించడం వంటి చర్యలు చేపట్టారు. అలాగే సాంకేతికతను జోడించి భద్రతా నియమాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేయడానికి ప్రత్యేకంగా వాట్సాప్ గ్రూపులను కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో చండూరు సీఐ ఆదిరెడ్డి, ఎస్సై శివ కుమార్ ,ఎమ్మార్వో రమాకాంత్ శర్మ , మున్సిపల్ చైర్మన్ కోడి శ్రీనివాసులు, వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కౌన్సిలర్లు వాసు, రమేష్,కోడి సుష్మ వెంకన్న,పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేశారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రాణాలను కాపాడుకోవాలని అధికారులు ఈ సందర్భంగా కోరారు.

శ్రీ పాద సేవలు చిరస్మరణీయం

మహాదేవపూర్ ఏప్రిల్ 13 (వుదయం ప్రతినిధి):

స్వర్గీయ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు సేవలు శిరస్మరణీయమని కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్ మంచినీళ్ల దుర్గయ్య మాజీ కో ఆప్షన్ నెంబర్ లద్దు, పలిమేల మండల మాజీ ఎంపీపీ కురుసం బుచ్చక్క, అన్నారు. శ్రీపాదరావు 27వ వర్ధంతి సందర్భంగా సోమవారం మహాదేవపూర్ ఉమ్మడి మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు దానిలో భాగంగా మహాదేవపూర్ మండల కేంద్రంలో మాజీ కో ఆప్షన్ నెంబర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు లద్దు ఆధ్వర్యంలో శ్రీపాద రావు వర్ధంతిని పురస్కరించుకొని బస్టాండ్ ఆవరణలో భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు మరోవైపు అన్నారం గ్రామంలో కాళేశ్వర దేవస్థానం డైరెక్టర్ మంచినీళ్లు దుర్గయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ పాదరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఉమ్మడి మండలంలోని బూర్గుగూడెం గ్రామంలో మాజీ ఎంపీపీ కురుసం బుచ్చక్క ఆధ్వర్యంలో అంగన్వాడీ పిల్లలు ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల మధ్యన శ్రీపాద వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాభిమానాన్ని చురగొన్న గొప్ప నాయకుడు శ్రీ పాద రావు అని ఆయన సేవలు చిరస్మరణీయమన్నారు. మంథని ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత శ్రీపాదరావుకే దక్కుతుందన్నారు. శ్రీపాద మరణం అనంతరం అయన అడుగుజాడల్లో నడవాలని ఉద్దేశంతో వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ శ్రీపాదరావు ఆశయ సాధనకు మంత్రి శ్రీధర్ బాబు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు అహర్నిశలు శ్రమిస్తున్నారని అన్నారు ప్రజాసేవలో మేము ఎల్లప్పుడూ ముందుకెళ్తామని, ప్రజలకు సేవ చేయడమే లక్ష్యమనే దుద్దిళ్ల కుటుంబం కృషి చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కోడిపల్లి చిన్నమల్లయ్య, అటుకపురం స్వామి. శేగ్గం శేఖర్ ఆకుదారి మల్లేష్ వేముల పున్నం,ఐతే భాస్కర్ రెడ్డి కమ్మగోని సమ్మగౌడ్ దేవరాజ్ పాల్గొన్నవారు.

రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత : సీఐ వెంకటేద్వర్లు

జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 13(వుదయం జిల్లా ప్రతినిధి):

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 13 నుండి 18వ తేదీ వరకు నిర్వహించనున్న అరైవ్ అలైవ్' రోడ్డు భద్రత వారోత్సవాలు మహాదేవపూర్ మండలంలో ఘనంగా ప్రారంభమయ్యాయి.ఇందులో భాగంగా మహాదేవపూర్, బొమ్మాపూర్ గ్రామాలలో నిర్వహించిన గ్రామ సభల్లో మహాదేవపూర్ సి.ఐ, ఎన్. వెంకటేశ్వర్లు, మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్, ఎసై 2 సాయి శశాంక్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లో నూతనంగా గ్రామ రోడ్డు భద్రత కమిటీలను ఏర్పాటు చేసి, వారితో ప్రతిజ్ఞ చేయించారు.

ఈ సందర్భంగా సీఐ ఎన్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, 'అరైవ్ అలైవ్' కార్యక్రమం కేవలం ఒక వారం రోజుల వేడుక కాదని, ఇది ప్రతి ప్రాణాన్ని కాపాడే ఒక నిరంతర యజ్ఞమని పేర్కొన్నారు. ప్రజల్లో రోడ్డు నిబంధనలపై పూర్తి స్థాయి అవగాహన కల్పించడం అని అన్నారు మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం వంటి ప్రాణాంతక తప్పిదాలను అరికట్టడం. గ్రామ స్థాయి నుండే రోడ్డు భద్రత కమిటీల ద్వారా స్థానిక సమస్యలను గుర్తించి, ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవడం ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించేలా ప్రోత్సహించాలని అన్నారు కుటుంబాలకు రోడ్డు ప్రమాదాల వల్ల కలిగే సామాజిక, వ్యక్తిగత నష్టాలను వివరించారు,ఒక వ్యక్తి నిర్లక్ష్యం వల్ల రోడ్డు ప్రమాదం జరిగితే, ఆ వ్యక్తిపై ఆధార పడిన కుటుంబం రోడ్డున పడుతుంది. కొత్తగా ఏర్పాటైన గ్రామ రోడ్డు భద్రత కమిటీలు తమ గ్రామంలో మైనర్లు వాహనాలు నడపకుండా చూడాలని, గ్రామస్తులకు నిరంతరం ట్రాఫిక్ నిబంధనల గురించి వివరించాలని కోరారు.అనంతరం సభకు హాజరైన వారందరితో రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. "నేను ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించను, హెల్మెట్ ధరిస్తాను, ఇతరుల ప్రాణాలకు ముప్పు కలిగించను" అంటూ గ్రామస్తులు శపథం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పోలీసు సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

దశ దిన కర్మ కార్యక్రమంలో మేడి హైమ చిత్ర పటానికి పూలమాల వేసిన మాజీ శాసనసభ్యులు పెద్ది

చెన్నారావుపేట. ఏప్రిల్. 13. (వుదయం న్యూస్ ప్రతినిధి):

చెన్నారావుపేట మండలంలోని అమీనాబాద్ గ్రామానికి చెందిన మేడి రాకేష్ గారి తల్లి మేడి హైమ దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్లులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ కార్యక్రమంలో: మండల పార్టీ అధ్యక్షులు బాల్నే వెంకన్న మాజీ జడ్పిటిసి పత్తి నాయక్ మాజీ సొసైటీ చైర్మన్ మురహరి రవి . మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అమ్మ రాజేష్. మండల నాయకులు కదారి సాయిలు. మండల నాయకులు ఎర్ర మల్లా రెడ్డి కదురూరి సంపత్ రెడ్డి గ్రామ పార్టీ అధ్యక్షులు నార్లపురం ఐలయ్య కదారి బీరయ్య,ఉపాధ్యక్షులు పల్లకొండ తిరుపతి అన్న రమేష్ మండల యూత్ ఉపాధ్యక్షులు మరాఠి రాజు 8 వ వార్డ్ సభ్యులు అమ్మ రాశి మహేందర్ 9 వ వార్డ్ సభ్యులు సొరపు వెంకన్న సొసైటీ మాజీ డైరెక్టర్లు ముస్కు ఐలయ్య మల్లాడి వీరారెడ్డి మరాఠి రవి మంగళగిరి సదయ్య సిద్దన రమేష్ కాట్ల రాములు మేడి సతీష్ సముద్రాల యాకయ్య అమ్మ వినోద్ సొరపు రమేష్ ,పార్టీ నాయకులు కార్యకర్తలు.గ్రామ నాయకులు.యూత్ నాయకులు.తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి సంక్షేమ పథకాలను అందిస్తున్నాం

ఎమ్మెల్యే జీఎస్సార్
చిట్యాల ఏప్రిల్ 13 (వుదయం ప్రతినిధి):

ఇందిరమ్మ ఇళ్లతో పేదల కళ్ళల్లో ఆనందం కనిపిస్తుందని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం భూపాలపల్లి నియోజకవర్గంలోని చిట్యాల మండలంలోని రామచంద్రాపురం గ్రామములో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి చేసుకున్న తుమ్మ తిరుపతమ్మ సమ్మయ్య గృహ ప్రవేశం నిర్వహించుకోగా ఎమ్మెల్యే జీఎస్సార్ ముఖ్య అతిథిగా హాజరై, ఇళ్లు ప్రారంభించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వంలో తీరుతుందన్నారు.అర్హులందరికీ రెండో విడతలో ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట సంబంధిత అధికారులు, ఎంపీడీఓ,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

భద్రతపై అవగాహన కార్యక్రమం

"అరైవ్ అలైవ్"లో
సీఐ క్రాంతి కుమార్
ట్రాఫిక్ నియమాల
పాటనపై ప్రతిజ్ఞ
పరకాల ఏప్రిల్ 13 (వుదయం ప్రతినిధి):

పరకాల మండలం అలియాబాద్, కామారెడ్డి పల్లి గ్రామాల్లో సోమవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా "అరైవ్ అలైవ్" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరకాల సీఐ క్రాంతి కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో కలిసి రోడ్డు రవాణా నియమాలను పాటించాలంటూ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రోడ్డు భద్రతపై అవగాహన అత్యంత అవసరమని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.ప్రయాణంలో నిర్లక్ష్యం ప్రాణాంతక ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించిన సీఐ, హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగం వంటి భద్రతా చర్యలను కచ్చితంగా పాటించాలని కోరారు. యువత బాధ్యతతో వాహనాలు నడపాలని, వేగ నియంత్రణ ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో అలియాబాద్ సర్పంచ్ శాతరాశి సనత్ కుమార్ పటేల్ గారు,కామారెడ్డి పల్లి సర్పంచ్ చిర్ర అనిత రాజయ్య, ఉప సర్పంచ్ అల్లే. దీపాంజలి,అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జియో కోఆర్డినేషన్ లో పొరపాట్లు లేకుండా చూడాలి

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

మల్లంపల్లి/ములుగు ఏప్రిల్ 13(వుదయం ప్రతినిధి) :

రామచంద్రపురం భూముల సర్వేలో ఏర్పాటు చేసే జియో కోఆర్డినేషన్ లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం మల్లంపల్లి మండలం రామచంద్రపురం గ్రామ శివారు లోని రాజేశ్వరరావు పల్లె లో జరుగుతున్న సర్వేను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా సర్వే జరుగుతున్న తీరును, డేటా ఎంట్రీ, జియో కోఆర్డినేషన్ ఏర్పాటు పనులను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రామచంద్రపురం భూముల సర్వే ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతో నిర్వహిస్తుందని జియో కోఆర్డినేషన్ ఏర్పాటు లో, సర్వే నిర్వహించడంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేష్, తహసిల్దార్ విజయభాస్కర్ సంబధిత అధికారులు పాల్గొన్నారు.

శ్రీపాదరావు నిరాడంబరత, నిజాయితీ ఆదర్శనీయం

రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి

గాంధీభవన్‌లో ఘనంగా మాజీ స్పీకర్ శ్రీపాదరావు వర్ధంతి వేడుకలు
హైదరాబాద్, ఏప్రిల్ 13 (వుదయం ప్రతినిధి) :

తెలుగు రాజకీయాల్లో మాజీ సభాపతి దుద్దిళ్ల శ్రీపాదరావు గారిది ఒక ప్రత్యేకమైన చరిత్ర అని, ఆయన నిరాడంబరత, నిజాయితీ నేటి తరానికి ఆదర్శనీయమని తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ కొనియాడారు. సోమవారం గాంధీభవన్‌లో దుద్దిళ్ల శ్రీపాదరావు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్‌గా శ్రీపాదరావు అందరి మన్ననలు పొందారని గుర్తుచేశారు. మారుమూల ప్రాంతమైన మంథని నియోజకవర్గం నుంచి ఒక సాధారణ సర్పంచ్‌గా రాజకీయ ప్రస్థానం ప్రారంభించి, రాష్ట్ర శాసనసభాపతి స్థాయికి ఎదిగిన ఆయన ప్రయాణం స్ఫూర్తిదాయకమన్నారు. మంథని ప్రాంతంతో పాటు రాష్ట్ర అభివృద్ధికి ఆయన చేసిన కృషి మరువలేనిదని పేర్కొన్నారు. "శ్రీపాదరావు పదవులకు వన్నె తెచ్చిన మహనీయులు. నిరాడంబరతకు ఆయన నిలువుటద్దం. ప్రజల పట్ల ఆయనకున్న అంకితభావం, పారదర్శకమైన రాజకీయాలే ఆయనను నేటికీ ప్రజల గుండెల్లో నిలిపాయి" అని స్వర్ణ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు టి. కుమార్ రావు, పిసిసి నాయకులు, తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీపాదరావు సేవలను స్మరించుకున్నారు.

రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

రాయపర్తి ఏప్రిల్ 13 (వుదయం ప్రతినిధి):

మండలం రాయపర్తి గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా రోడ్డు భద్రత వారోత్స వాల లను నిర్వహించి రోడ్డు భద్రత అవగాహన గ్రామసభ ఏర్పాటు చేసి రోడ్డు భద్రత కమిటీని ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా రాయపర్తి గ్రామ సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి, ఎస్సై ముత్యం రాజేందర్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని మైనర్ పిల్లలకు బండ్లు ఇస్తే కేసు నమోదు నమోదు చేసి జరిమానా విధించడం జరుగుతుందని తెలియజేశారు,చిన్నపాటి నిర్లక్ష్యం మీ కుటుంబాన్ని రోడ్డున పడే వచ్చానని అన్నారు ట్రాఫిక్ నిబంధనకు అనుకూలంగా వాహనాలను నడపాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ మచ్చ రమేష్, గ్రామ కార్యదర్శి పల్లె వినోద్ ,వార్డు మెంబర్లు , గ్రామ ప్రజలు యువకులు మహిళలు పాల్గొన్నారు.

ఉనికిచెర్ల గ్రామ రోడ్డు భద్రత కమిటీ

ధర్మసాగర్ ఏప్రిల్ 13 (వుదయం ప్రతినిధి):

తెలంగాణ ప్రభుత్వం ప్రతి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా ఈనెల 13042026 నుండి 1804 2026 వరకు చేపట్టనున్న అరైవ్అరైవ్ (రోడ్డు భద్రత రోడ్డు ప్రమాదాల నివారణ) కార్యక్రమంలో భాగంగా ఈ రోజున ఉదయం మన ఉనికిచెర్ల గ్రామం లో రోడ్డు భద్రతా కమిటీ 64వ డివిజన్ కార్పొరేటర్ అలువాల రాధిక రెడ్డి మరియు కె శ్రీధర్ రావు ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ధర్మసాగర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమం కి కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు యువకులు నాయకులు పెద్దలు అందరు హాజరై తమఅమూల్యమైన సలహాలు సూచనలు చేసి ఒక్క తీర్మానం రోడ్డు భద్రత ప్రతిష్ట చేయనైనది ప్రధాన కూడలి వద్ద ఫ్లెక్సీ ఏర్పాటు చేసి అవేర్నెస్ చేసి రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే ప్రదేశాలను గుర్తించి నివారణకు తగు చర్యలు తీసుకోనైనది.

మృతుల కుటుంబాలను పరామర్శించిన చల్లా ధర్మారెడ్డి..

పరకాల ఏప్రిల్ 13 (వుదయం ప్రతినిధి):



పరకాల మండలం నాగారం మరియు మల్లక్కపేట గ్రామాలలో ఇటీవలే మృతిచెందిన బిఆర్ఎస్ నాయకులు సాదు రాములు,రాసమల్ల సురేందర్ కుటుంబాలను పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబసభ్యులను ఓదార్చారు. అనంతరం వారి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దోనూర్‌లో 'అరైవ్ అలైవ్'..

ధర్మపురి, (వుదయం ప్రతినిధి): రహదారి నిబంధనల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, క్రమశిక్షణతో కూడిన ప్రయాణమే ప్రాణాలకు రక్షణని ధర్మపురి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎ.రామనరసిం హారెడ్డి పేర్కొన్నారు.99 రోజుల ప్రజా పాలన లో భాగంగా సోమవారం దోనూర్ గ్రామపంచాయతీలో 'అరైవ్ అలైవ్' పేరుతో రహదారి భద్రత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ధర్మపురి సీఐతో పాటు ఎస్సై జి. మహేష్,ఎంపీడీవో రవీందర్ తదితర అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఐ రామనరసింహా రెడ్డి మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే అనర్థాలను వివరించారు.అనంతరం గ్రామస్తులం దరితో రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు.రోడ్డు సేఫ్టీ కమిటీ ఏర్పాటు గ్రామంలో ట్రాఫిక్ నిబంధనల అమలును పర్యవే క్షించేందుకు ప్రత్యేకంగా రోడ్డు సేఫ్టీ కమిటీ ని ఏర్పాటు చేశారు.ఇందులో సర్పంచ్‌తో పాటు వివిధ శాఖల ప్రభుత్వ ఉద్యోగులు, మహిళలను సభ్యులుగా నియమించారు.తక్షణ చర్యలో భాగం గా ప్రమాదకరంగా మారిన గుంతల రోడ్డుపైరెండుట్రాక్టర్లమట్టినిపోయించి తాత్కాలిక మరమ్మ తులు చేపట్టారు. గ్రామ సర్పంచ్ పురుషోత్తం మాట్లాడు తూ తమ గ్రామాన్ని ఈ కార్యక్రమానికి ఎంపి క చేసినందుకు పోలీసు అధికారు లకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామం లో మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూ డదని గ్రామపంచాయతీ తరపున కీలక తీర్మానం చేసినట్లు ఆయన వెల్లడించా రు. ఉల్లంఘించే తల్లిదండ్రులపై కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చ రించారు.ఈ కార్యక్ర మంలో వెటర్నరీ డాక్టర్ వేణుగోపాల్,ఏఎంసీ వైస్ చైర్మన్ సంఘ నర్సింహా లు,ఉపసర్పంచ్ ప్రభాకర్,వార్డు సభ్యులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల పురోగతి పై అధికారులతో సమీక్ష

జగిత్యాల (వుదయం ప్రతినిధి) జిల్లాలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల 100శాతం గ్రౌండ్ చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి రాజ గౌడ్ అన్నారు సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి రాజ గౌడ్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇందిరమ్మ ఇండ్ల పురోగతి పై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు క్లస్టర్ అధికారులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి రాజ గౌడ్ మాట్లాడుతూ మార్క్ ఔట్ చేయని ఇందిరమ్మ ఇండ్ల పట్టణ రూరల్ ప్రాంతాల్లో కలిపి మొత్తం జిల్లాలో 10860 ఇండ్లు పెండింగ్ లో ఉన్నాయని ఏప్రిల్ 30 నాటికి ఈ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ముగ్గు పోసి పనులు ప్రారంభించాలని తెలిపారు ఇందిరమ్మ ఇండ్లు మార్క్ ఔట్ చేయని పక్షంలో వాటిని రద్దు చేసేందుకు ప్రతిపాదనలు పంపాలన్నారు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించి స్లాబ్ ల వరకు పూర్తి అయినా గృహములకు జూన్ 2 నాటికీ గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని సూచించారు ఎంపీడీవోలు సంబంధిత అధికారులతో సమన్వయంతో పని చేసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని జిల్లా సూచించారు ఇందిరమ్మ ఇండ్లకు స్వచ్ఛ భారత్ మిషన్ కింద వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు చేయాలన్నారు మరో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో మండలంలో వివిధ స్టేజీ లలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లు జూన్ 2

నాటికీ పూర్తి చేయాలని ఆదేశించారు ఇండ్ల నిర్మాణానికి నిధులు లేని పక్షంలో మహిళా సంఘాల ద్వారా స్వయం సహాయక రుణాలు అందజేయాలని ఆదేశించారు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలన్నారు లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపులు ఆలస్యం జరగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు ఈ సమావేశంలో జగిత్యాల ఆర్డీవో మధు సూదన్ కోరుట్ల ఆర్డీవో జివాకర్ రెడ్డి హౌసింగ్ పిడి ప్రసాద్ డీఈ భాస్కర్ సూపరింటెండ్ ప్రవీణ్ మున్సిపల్ కమిషనర్ లు ఎంపిడిపోలు క్లస్టర్ ఇంచార్జి లు ఇంజనీరింగ్ అధికారులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
రాజ్యాంగం భారతదేశానికి దిక్సూచి

కరీంనగర్ (వుదయం ప్రతినిధి) రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రూపకర్తగా రూపొందించిన రాజ్యాంగం దేశానికి దిక్సూచి అయిందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. భారతరత్న డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ జయంతి 135 వఉత్సవాలను పురస్కరించుకొని బిజెపి రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపుమేరకు కరీంనగర్లోని స్థానికరేకుర్తి లోగల అంబేద్కర్ విగ్రహా శుద్ధి , పరిసర ప్రాంతాలను శుభ్రం చేసే కార్యక్రమాన్ని బిజెపి శ్రేణులు చేపట్టారు. అలాగే హుజురాబాద్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద దీపాలను వెలిగించారు. ఆయా కార్యక్రమాలకు బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. భారత దేశాన్ని లౌకిక, గణతంత్ర, ప్రజాస్వామిక రాజ్యాంగ ప్రధాన రూపకర్త అయ్యారన్నారు. ముఖ్యంగా అంబేద్కర్ తన జీవితమంతా సమానత్వంతో కూడిన చట్టపరమైన, నైతిక నిర్మాణాన్ని నిర్మించడంలో గడిపారని తెలిపారు. అంబేద్కర్ దర్శనికత మూలంగానే రాజ్యాంగబద్ధంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు బి సాధ్యమైందన్నారు. బాబా సాహెబ్ మూపిన మార్గం లోనే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నడుస్తుందన్నారు. ఆ దిశలోనేబిసబ్బండ వర్గాలకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి వేడుకలు కేవలం ఒక స్మరణ పండుగ మాత్రమే కాదని, ఇది దేశానికి ఒక మైలురాయి లాంటిదన్నారు. కార్పొరేటర్స్ సోమిడి వేణు ప్రసాద్ బండ రమణ రెడ్డి ఒంటెల సత్యనారాయణ రెడ్డి పెద్దపల్లి జితేందర్ కరే అనిల్ జూడి బాలారెడ్డి శ్రీనివాస్ రెడ్డి లతో పాటు హుజురాబాద్ లో జరిగిన కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, స్థానిక నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ధరూర్‌లో ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ

గద్వాల, (వుదయం ప్రతినిధి) వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు ధరూర్ మండల కేంద్రంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని గద్వాల నియోజకవర్గ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ప్రారంభించారు స్థానిక సర్పంచ్ డి.ఆర్. విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కూలీలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు అనంతరం సర్పంచ్ ఎమ్మెల్యేకు శాలువా కప్పి సత్కరిం చారు.ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి రమేష్ నాయుడు మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి నాయకులు శ్రీనివాస్ రెడ్డి డి.వై. రామన్న ఉపాధి హామీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై కోహెడ పోలీసుల అవగాహన

కోహెడ (వుదయం ప్రతినిధి) కోహెడ మండలంలో రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు "ArriveAlive" కార్యక్రమంలో భాగంగా కోహెడ పరిధిలోని గ్రామాల్లో ఈ కార్యక్రమం జరిగింది. కోహెడ ఎస్ఐ పి. అభిలాష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఏసీపీ ఎస్. సదానందం, సర్కిల్ ఇన్స్పెక్టర్లు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏసీపీ సదానందం మాట్లాడుతూ...ప్రతి ఒక్కరూ ఇంటి నుంచి బయలుదేరి తిరిగి సురక్షితంగా కుటుంబ సభ్యుల వద్దకు చేరుకోవడం ఎంతో ముఖ్యమన్నారు. ఇటీవల జరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం డ్రైవర్ల నిర్లక్ష్యమేనని తెలిపారు. ర్యాష్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా బైక్ నడపడం, సీట్ బెల్ట్ ధరించకపోవడం, మద్యం సేవించి వాహనం నడపడం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఉపయోగించడం వంటి కారణాలు ప్రమాదాలకు దారితీస్తున్నాయని హెచ్చరించారు. ట్రాఫిక్ నియమాలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

హుస్నాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ...యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, విద్యపై దృష్టి పెట్టి కుటుంబ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. నిర్లక్ష్య డ్రైవింగ్ వల్ల ప్రాణనష్టం, గాయాలు జరిగి భవిష్యత్తు దెబ్బతింటుందని హెచ్చరించారు.కోహెడ ఎస్ఐ పి. అభిలాష్ మాట్లాడుతూ...

రోడ్ సేఫ్టీ ప్రతి ఒక్కరి బాధ్యత అని, రాంగ్ రూట్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం, సెల్‌ఫోన్ వినియోగం వంటి వాటిని పూర్తిగా నివారించాలని కోరారు. ప్రజల సహకారం ఉంటేనే ప్రమాదాలను తగ్గించగలమన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు, యువత, ప్రజాప్రతినిధులు రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ, ఇతరులతో కూడా పాటింపజేస్తామని ప్రతిజ్ఞ చేశారు. మొత్తంగా, రోడ్డు భద్రతపై పోలీసులు చేపట్టిన ఈ అవగాహన కార్యక్రమం ప్రజల్లో మంచి స్పందనను కలిగించింది.

పిప్రి గ్రామానికి బియ్యం పంపిణీలో జ్యాప్యం

నారాయణఖేడ్ ఏప్రిల్ 13(వుదయం) ఎండాకాలం నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం సూచనలతో తెలంగాణ లో ఏప్రిల్ లోనే మే, జూన్ మూడునెలల బియ్యం ఒకే సరి ఒకరికి 18 కిలోల బియ్యం పంపిణీ చేయాలని ఆదేశాలు ఉన్నప్పటికీ నారాయణఖేడ్ మండలలోని పలు గ్రామాల తో పాటు పిప్రి గ్రామ నికి ఒక్కసారి ఒకలోడు తెచ్చి రెషన్ లబ్ధిదారులకు ఇచ్చరు,ఒకసారి వచ్చిన బియ్యం గ్రామంలో కనీసం కొంత మందికి కూడా సరిపోకపోవడంతో గ్రామప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. రోజు రేషన్ దుకాణం వద్దకు చేరుకొని దుకాణం లో బియ్యం లేకపోఏసరికి ససేమిరా అంటూ వెనక తిరిగి వస్తున్నారు. ఈవిషయం పై డీలర్ అనిల్ కుమార్ షెట్కర్ కు అడగగా పైనుండి రావడం లేదు వస్తె ఇస్తాం అని సమాధానం ఇచ్చారు. గ్రామంలో కొంత మంది కే ఇచ్చారని మాకూ వస్తాయా లేదా అని లబ్ధిదారులలో ఆందోళనలు మొదలయ్యాయి. ఇకనైనా ఈ విషయం పై అధికారులు స్పందించి సరైన సమయానికి రేషన్ బియ్యం అందేవిధంగా చూడాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

రాష్ట్ర స్థాయిలో ప్రతిభ

పటాన్చెరు (వుదయం): ఉమ్మడి మెదక్ జిల్లాలో ఇంటర్మీడియట్ ఫలితాల్లో బీసీ గురుకులాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంకులు సాధించారు. సంగారెడ్డి జిల్లాలోని ముత్తంగి బాలికల కళాశాలకు చెందిన ప్రథమ సంవత్సర విద్యార్థిని ఎంపీసీ గ్రూపులో 470 మార్కులకు గాను బి. నవ్య 466 ఎస్. అనుష 463 మార్కులు , బైపీసీ గ్రూప్ లో 440 మార్కులకు గాను జీ. జగదీశ్వారి 437, పీ. ప్రసన్న 436 మార్కులు సీ ఈ సి గ్రూపు లో 500 మార్కులకి గాను ఎస్. చైతన్య 489, డీ . వైష్ణవి 487 మార్కులు యమ్ ఈ సి గ్రూపు లో 500 మార్కులకి గాను యమ్ . అర్చన 490, జీ. శివాని 485 మార్కులు సాదించారు ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ గ్రూపు lo1000 మార్కులకు గాను సీచ్. పూజ 990, కే.రితిక 989 మార్కులు. బైపీసీ గ్రూపు లో 1000 మార్కులకి గాను బి. అంజలి 991, సీ హెచ్. అంజలి 987.CEC లో 1000 మార్కులకి గాను సీ హెచ్. శ్రీలత 981, ఏ. రేవతి 979. MEC గ్రూప్ లో 1000 మార్కులకి గాను ఏ. జాహ్నవి 983, యన్. శ్రావణి 982 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు ప్రథమ సంవత్సరం మొత్తం.

మహనీయుల ఆశయాలను నెరవేర్చాలి

నాగర్ కర్నూల్ (వుదయం ప్రతినిధి) హైదరాబాదులో అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహిస్తున్న బ్లూ బ్లాక్ గ్రీన్ షర్ట్స్ సభను. విజయవంతం చేయాలని నాగర్ కర్నూల్ మున్సిపల్ చైర్మన్ సునేంద్ర కుమార్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం మున్సిపాలిటీ ఆఫీసులో సభకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుల ఆశయాల కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని సూచించారు ఉత్సవాల కమిటీ జిల్లా అధ్యక్షుడు జయశంకర్ నాయకులు వినోద్, మహేష్ , ఖాన్ మున్సిపాలిటీ కమిషనర్ నాగిరెడ్డి పాల్గొన్నారు

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అరైవ్ అలైవ్

అలంపూర్ (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండలం బింగిదొడ్డి గ్రామంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ రాధాగోపాల్ ఆధ్వర్యంలో సోమవారం అరైవ్ ఆలైవ్ అనే కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి పోలీస్ డిపార్ట్మెంట్ అడిషనల్ ఎస్పీ కె శంకర్ ముఖ్య అతిథిగా వచ్చి మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న యాక్సిడెంట్ లను ఉద్దేశించి ప్రతి ఒక్క వాహనదారుడు హెల్మెట్ ధరించి తక్కువ స్పీడుతో వెళ్లాలని మీ ప్రాణాలను రక్షించుకోవాలని తెలిపారు. అదేవిధంగా మద్యం సేవించి వాహనాలను నడపరాదు. మొబైల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదు.చిన్నపిల్లలకు బైకులు, సెల్ ఫోన్లు ఇవ్వరాదని ప్రతి ఒక్కరు కూడా హెల్మెట్ ధరించి మీయొక్క ప్రాణాలను కాపాడుకోవాలని తెలిపారు.

ప్రాణం పోతే మళ్ళీ తిరిగి రాదు కాబట్టి ప్రతి ఒక్కరూ రోడ్డుపై వెళ్లేటప్పుడు జాగ్రత్తగా అటూ ఇటూ చూసి వెళ్ళవలెను. పట్టణాలలో ట్రాఫిక్ సిగ్నల్స్ ను పాటిస్తూ వాహనాలను నడపాలని ఈ కార్యక్రమం ద్వారా తెలియజేయడం జరిగినది ఐజ ఎస్సై పి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మనం మొబైల్ ఫోన్లకు పౌచ్ ఎలా అయితే వేసుకుంటామో అలానే మన తలకు హెల్మెట్ పెట్టుకోవాలని ఆ మొబైల్ ఫోన్ పోతే తిరిగి తెచ్చుకోగలం కానీ ప్రాణం పోతే ఎవరు కూడా తెచ్చుకోలేమని తెలిపారు. ఆ కుటుంబం రోడ్డున పడుతున్నది కాబట్టి ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి మద్యానికి దూరంగా ఉండి వాహనాలను నడపాలని తెలియజేయడం జరిగినది.

గ్రామ సర్పంచ్ వెంకటేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తెలపడం జరిగింది. బిజెపి ఐజ మండల అధ్యక్షులు గోపాలకృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలి. అదేవిధంగా చిన్నపిల్లలకు వాహనాలు మొబైల్ ఫోన్ కొనివ్వరాదు. ఒకవేళ ఇచ్చిన వాళ్లకు జాగ్రత్తలు పాటించాలని కుటుంబ తల్లిదండ్రులు పెద్దలు తెలియజేయాలని చెప్పారు. తాయన్న మాట్లాడుతూ ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని, మద్యానికి బానిస కాకూడదు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరసింహులు, మాజీ సర్పంచ్ శివప్ప, పాఠశాల హెడ్మాస్టర్ రామేశ్వర్ దాస్, వార్డు మెంబర్లు, ప్రజా నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అంగన్వాడీ టీచర్లు, మహిళా సంఘాలు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొనడం జరిగినది.

ప్రజాసేవతోనే చదివిన చదువుకు సార్థకత

నారాయణఖేడ్ (వుదయం) శ్రీ సరస్వతీ శిశు మందిర్ హై స్కూల్లో చదివి రాజకీయాల్లో రాణిస్తున్న పూర్వ విద్యార్థులకు సన్మాన సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పూర్వాచార్యులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు శ్రీ డాక్టర్ వి.రాజయ్య మాట్లాడుతూ చదివిన జ్ఞానం పేదలకు ప్రజాసేవకు వినియోగించడం ద్వారానే చదివిన చదువుకు సార్థకత ఏర్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గత ఎన్నికల్లో సర్పంచ్ గా, కౌన్సిలర్లుగా ఎన్నికైన పాఠశాల పూర్వ విద్యార్థులు చల్లా శ్రీధర్ రెడ్డి, విజయ్ బుజ్జి, శ్రీశైలం, బాణాపురం రాజు లను పాఠశాల ప్రబంధకారిణి సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ఆచార్య మాతాజీ విద్యార్థుల బృందం పాల్గొన్నారు.



పందుల పెంపకంపై గ్రామస్తుల ఆగ్రహం

బెజ్జంకి, (వుదయం ప్రతినిధి) సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలో జనావాసాల మధ్య పందుల పెంపకం జరుగుతుండటంపై గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సమస్యపై గ్రామస్థులు గ్రామపంచాయతీ కార్యాలయానికి చేరుకొని సర్పంచ్ బొల్లం శ్రీధర్‌కు ఫిర్యాదు చేశారు.గ్రామ ప్రజలు మాట్లాడుతూ పందుల వల్ల పరిసర ప్రాంతాల్లో తీవ్రమైన దుర్వాసన వ్యాపిస్తోందని, ఇది ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారుతోందని తెలిపారు. వెంటనే చర్యలు తీసుకుని పందులను జనావాసాలకు దూరంగా తరలించేలా చూడాలని సర్పంచ్‌ను కోరారు.దీనిపై స్పందించిన సర్పంచ్ బొల్లం శ్రీధర్, సమస్యపై సమగ్ర విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఉప సర్పంచ్ దుమాల మహేష్, హెడ్ కానిస్టేబుల్ సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు

గద్వాల (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లాలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. సోమవారం గద్వాల శారద పాఠశాలలో ఏర్పాటు చేసిన పదో తరగతి పబ్లిక్ పరీక్షల కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. విద్యార్థుల హాజరు వివరాలను అధికారుల నుంచి తెలుసుకున్నారు. పరీక్షకేంద్రం వద్దవైద్యశిబిరం,మౌలిక వసతుల ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్షల అనంతరం జవాబు పత్రాలను పోలీస్ ఎస్కార్ట్‌తో స్థానిక పోస్టాఫీసులో డిపాజిట్ చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో చీఫ్ సూపర్టిండెంట్ భాస్కర్, డిపార్ట్మెంట్ అధికారి విష్ణు, తదితరులున్నారు.

ఎలక్ట్రికల్ వాహనాన్ని పరిశీలించిన

గద్వాల (వుదయం ప్రతినిధి) ఉండవెల్లి మండలం బొంకూరు గ్రామానికి చెందిన యువకుడు బీచుపల్లి స్వయంగా తయారు చేసిన ఎలక్ట్రికల్ వాహనాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సోమవారం ఐడిఓసీ వద్ద పరిశీలించారు. ఈ సందర్భంగా బీచుపల్లి ఎలక్ట్రికల్ వాహనాలను తయారు చేసేందుకు పరిశ్రమల శాఖ నుంచి తనకు సబ్సిడీ రుణాలు మంజూరు చేయించాలని కలెక్టర్ ను కోరారు. కలెక్టర్ మాట్లాడుతూ కొత్తగా తయారు చేసిన ఎలక్ట్రికల్ వాహనం నాణ్యత, భద్రతను సంబంధిత అధికారులు పరిశీలించాల్సి ఉందన్నారు. నిబంధనల ప్రకారం ఎలక్ట్రికల్ వాహన తయారీ అనుమతులు పొందాల్సి ఉంటుందన్నారు. విధివిధానాలను అనుసరించి వాహనాల తయారీకి సహకారంపై పరిశీలించాలని ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ రామలింగేశ్వరగౌడ్ కు తెలిపారు.

విద్యార్థులకు బహుమతుల ప్రదానం

కోహెడ (వుదయం ప్రతినిధి) సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల (బీసీ కాలనీ, ఎన్టీఆర్)లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి పురస్కరించుకుని విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సామాజిక కార్యకర్త డాక్టర్ వేల్పుల శంకర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బాలల హక్కుల ప్రజావేదిక రాష్ట్ర అధ్యక్షులు వలస సుభాష్ చంద్రబోస్, ఎలసాని దర్గా రెడ్డి హాజరై విద్యార్థులకు మార్గదర్శక సందేశం అందించారు. అనంతరం అంబేద్కర్ జయంతి సందర్భంగా అవార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా డా.వేల్పుల శంకర్ మాట్లాడుతూ, గత నాలుగు సంవత్సరాలుగా అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఇలాంటి పోటీలను నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. వీధి దీపాల వెలుతురులో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించిన గొప్ప నాయకుడు అంబేద్కర్ అని, అనేక కష్టాలను ఎదుర్కొని ఉన్నత విద్యలు అభ్యసించి సమాజంలోని అన్ని వర్గాల వారికి సమాన హక్కులు కల్పించేందుకు కృషి చేశారని కొనియాడారు. ప్రధానోపాధ్యాయులు దర్శనాల నారాయణ, ఎస్ గీత, కే శోభ, వి తిరుమల, రాచూరి మల్లేష్, నరాల సత్తయ్య, పొన్నాల రవి, తలారి బాబు, పొన్నాల మోహన్, పొన్నాల విజయ్ కుమార్, బి నవీన్ కుమార్ పాల్గొన్నారు.

ఎర్రవల్లి గ్రామ సభలో రోడ్డు భద్రతపై పోలీసుల అవగాహన

అలంపూర్ (వుదయం ప్రతినిధి) జోగుళాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి గ్రామసభలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత కార్యక్రమం గ్రామస్థుల్లో అపూర్వ స్పందనను రేకెత్తించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు ముందుగా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఎర్రవల్లి గ్రామం జాతీయ రహదారి ఎన్‌హెచ్44ను కలిగి ఉండడం వల్ల రోడ్డు భద్రతకు ప్రత్యేక ప్రాముఖ్యత అవసరమని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి రోజు 70 నుంచి 80 వరకు రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, అందులో 20 నుంచి 30 మంది ప్రాణాలు కోల్పోతున్నారనే ఆందోళనకర వాస్తవాన్ని వెల్లడించిన ఎస్పీ, ఈ ప్రమాదాలకు ప్రధాన కారణం ప్రజలు ట్రాఫిక్ నియమాలను పాటించకపోవడమేనని స్పష్టం చేశారు. అనంతరం గద్వాల డిఎస్పీ వై. మొగిలయ్య అక్కడ ఉన్న వారితో రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు.

ఈ కార్యక్రమాన్ని ఇటిక్యాల ఎస్ఐ రవి, అల్లంపూర్ సర్కిల్ ఆఫీసర్ ప్రదీప్, ఇతర విభాగాలతో సమన్వయం చేస్తూ సమర్థవంతంగా నిర్వహించడం విశేషంగా నిలిచింది.